జనవరి 24, 2014

# 2005 సంవత్సరానికి ముందు జారీ చేయబడిన బ్యాంక్ నోట్లను ఉపసంహరించుకోవటం - రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వివరణ

22-01-2014 తేదిన పై విషయమై మేము విడుదల చేసిన పత్రికా ప్రకటన మరియు దానిపై వచ్చిన ప్రతిస్పందనపై వివరణ ఇస్తూ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తెలియజేయునది ఏమనగా 2005కు పూర్వం ముద్రించబడిన బ్యాంక్ నోట్లను మార్కెట్ నుండి ఉపసంహరించుటకు కారణం వాటికి 2005 తరువాత ముద్రించిన బ్యాంక్ నోట్లతో పోలిస్తే భద్రత లక్షణాలు తక్కువగా ఉండడం. అంతర్జాతీయంగా కూడా పాత సీరిస్ నోట్లను ఉపసంహరించుకోవడం మామూలు విషయమే.

రిజర్వు బ్యాంక్ ఈ బ్యాంక్ నోట్లను ఇంతకు ముందు నుంచే సాధారణ పద్ధతిలో బ్యాంకుల ద్వారా మార్కెట్ నుండి ఉపసంహరించుకుంటున్నది. రిజర్వు బ్యాంక్ వారి అంచనా ప్రకారం 2005 కంటే ముందు ముద్రించబడిన ఈ బ్యాంకు నోట్లు పెద్ద మొత్తంలో సర్క్యులేషన్‌లో లేవని, దీని వల్ల సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలియజేయుచున్నారు.

అయినప్పటికి ప్రజలు, బ్యాంకు శాఖల ద్వారా ఈ నోట్లను వాళ్ళ సౌకర్యాన్ని బట్టి మార్చుకోవాల్సినదిగా వారు ప్రజలకు సలహా ఇస్తున్నారు. జూలై 01, 2014 తరువాత కూడా ప్రజలు ఈ పాత సీరిస్ నోట్లను ఎన్నైనా వారి ఖాతాలు ఉన్న బ్యాంకు శాఖల ద్వారా మార్చుకునే అవకాశం ఉంటుంది. ఈ పాత సీరిస్ నోట్లను మార్చుకోవటంలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా రిజర్వుబ్యాంకు వారు ఈ విషయమై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ ఉంటారు.

పై ఇచ్చిన వివరణలతో సంబంధం లేకుండా, 2005 సంవత్సరానికి ముందు ముద్రించబడిన ఈ నోట్లు ఇకముందు కూడా చట్టబద్దంగా చలామణి అవుతాయని రిజర్వు బ్యాంక్ వారు తెలియజేస్తున్నారు.

**అల్పన కిల్లావాలా**
ప్రిన్సిపల్ చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన : 2013-2014/1491